

## బిఆర్ఎస్ పదేళ్లలో పాలనలో

# వందేళ్ల విధ్వంసం








**కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో జోడెద్దుల్లా అభివృద్ధి,సంక్షేమం సమిష్టి కృషి ఫలితమే ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు**

**2కె రన్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**వర్ధన్నపేట ప్రతినిధి ,03డిసెంబర్, (తరంగాలు):**గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం వందేళ్ల విధ్వంసంలోకి నెట్టబడిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.మంగళవారం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా వర్ధన్నపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో తెలంగాణ మైనారిటీ పాఠశాల విద్యార్థులతో వర్ధన్నపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుంచి వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన 2కె రన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నాగరాజు పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పిల్లలతో మున్సిపల్ కార్యాలయం వరకు 2కె రన్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాల అర్బన్ డే సందర్భంగా వర్ధన్నపేట టౌన్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన 2కె రన్ లో మైనారిటీ పాఠశాల విద్యార్థులతో కలిసి పాల్గొనడం చాలా ఆనందంగా






ఉందన్నారు.విద్యార్థుల కోసం 40శాతం డైట్ చార్జిలు పెంచిన గొప్ప సిఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కలకు విద్యార్థుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.వర్ధన్నపేట నియోజకవర్గంలో విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయించామన్నారు.క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు తన స్వంత నిధులతో కావాల్సిన కిట్లను అందిస్తామన్నారు.బిఆర్ఎస్,బిజెపి పార్టీలు గత పదేళ్లలో విద్యార్థుల సంక్షేమం కోసం ఆలోచన కూడా చేయాలేదు,కాని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో విద్యార్థుల కోసం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు.అనునిత్యం ప్రజల్లో ఉంటూ ఏడాది కాలంలో వర్ధన్నపేట నియోజకవర్గంలో పదేళ్లలో లేని అభివృద్ధికి నిధులు తీసుకొస్తూ ప్రజలకు అండగా ఉంటున్న తనను ఒక్కడు కండ్లు బైర్లు కమ్మి పిచ్చిపిచ్చిగా మాట్లాడుతూ గతంలో ఒకడు దోచుకునేందుకు వచ్చాడు,నేడు దాచుకునేందుకు వచ్చాడని మాట్లాడుతున్నాడని, ఖబర్దార్ బిడ్డ మాటలు మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ,మున్సిపల్ కమిషనర్ సుదీర్ కుమార్, తహసీల్దార్ విజయ్ సాగర్,కౌన్సిలర్లు తుమ్మల రవిందర్,సమ్మెట సుదీర్ గౌడ్,మంచాల రామకృష్ణ, మార్కెట్ చైర్మన్ డైరెక్టర్లు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్,మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,జిల్లా నాయకులు పోశాల వెంకన్న,ఎండీ చోటు,మండల యువజన కాంగ్రెస్ నాయకులు పత్రి భాను ప్రసాద్,కుల్ల యాకాంతం, మండల నాయకులు శ్రీపాధి సతీష్,సీఐ శ్రీనివాస్,ఎస్ఐలు చందర్, రాజు కుమార్,మైనారిటీ స్కూల్ ప్రిన్సిపాల్ వసుకుల రాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు

## కన్నులపండుగగా

# అయ్యప్పస్వామికి అష్టాభిషేకాలు

**అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన ఆలయ పరిసర ప్రాంతం.**

**20వ రోజుకు చేరుకున్న మహా అన్నప్రసాద కార్యక్రమం.**

**పడిపూజ దాతలుగా మాదారపు చంద్రశేఖర్ రాజ్యలక్ష్మి కుటుంబ సభ్యులు**

**నర్సంపేట ఆర్సి డిసెంబర్ 3 (తరంగాలు):** నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామికి చేపట్టిన అష్టా భిషేకాలు కన్నులపండుగగా జరిగాయి.అలాగే మహాదివ్య పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది.శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ ఆధ్వర్యంలో ట్రస్ట్ కమిటీ అధ్యక్షుడు సైఫా సురేష్ అధ్యక్షతన నిర్వహిస్తున్న 24వ మండల పూజల మహోత్సవాలలో భాగంగా ట్రస్ట్ భాద్యులు మాదరపు చంద్రశేఖర్ రాజ్యలక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మహాదివ్య పడిపూజ మహోత్సవాన్ని నిర్వహించారు.నర్సంపేట ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా ముందుగా ఆలయంలో ఆలయ కమిటీ,పడిపూజ దాతలు,అన్న ప్రసాదదాతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పదునెట్టాంబడి వద్ద కలశాలతో పూజలలు చేశారు.ఈనేపథ్యంలో అయ్యప్ప స్వామి





మూలవిరాట్టు విగ్రహానికి పాలు,పెరుగు,తేనె,నెయ్యి,చందనం,విభూది,కళాశాభిషేకం,పంచామృత అభిషేకాలు కన్నుల పండుగగా జరిగాయి.వివిధ రకాల అభిషేకాలు చేపట్టగా అక్కడికి వచ్చిన మాలాదారులు,భక్తులు భక్తిశ్రద్ధలతో తిలకించారు.అనంతరం మహా దివ్యపూజలో పదునెట్టాంబడిపై కర్పూర జ్యోతులు వెలిగించగా అయ్యప్ప స్వామి నామస్మరణతో అయ్యప్పస్వామి దేవాలయ పరిసర ప్రాంతాలు మారు మ్రోగింది. కళ్యాణరాముడు,సురేష్ భజన బృందం ఆలపించిన అయ్యప్పస్వామి సంకీర్తనలు ఎంతగానో అలరించాయి.

### హాజరైన అయ్యప్పస్వాములతో అభిషేకాలు

నర్సంపేట అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి పూజ విధానంలో మన్ననలు పొందుతున్న ఆలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా అయ్యప్పస్వామికి నిర్వహిస్తున్న నేపథ్యంలో ట్రస్ట్ కమిటీ పడిపూజకు హాజరైన మాలాదారులతో అభిషేకాలు చేయించగా భక్తీసముద్రంలో మునిగితేలారు.

### 20 వ రోజుకు చేరుకున్న మహా అన్నప్రసాద కార్యక్రమం.

24వ మండల పూజ మహోత్సవాలలో భాగంగా శనివారం నాటికి మహా అన్నప్రసాద కార్యక్రమం 20 వ రోజుకు చేరుకున్నది.కాగా అన్నదాతలుగా మాదారపు రాజ్యలక్ష్మి చంద్రశేఖర్, ఇరుకు స్వరూప కోటేశ్వర్ రావు, మాదారపు సరస్వతి రవీందర్, మహాదేవ ఇండస్ట్రీస్ యాజమాన్యం పాలకుర్తి శ్రీనివాస్, రాజ్ కుమార్, వేమిశెట్టి రమాదేవి శ్రీనివాస్, ఓమా సంధ్యారాణి కరుణాకర్,డికొండ చంద్రకళ సమ్మయ్య, వీరమనేని శ్రీలత నారాయణరావులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా,ఉపాధ్యక్షులు ఇరుకు కోటేశ్వరరావు,ఆర్గనైజింగ్ సెక్రటరీలు,శ్రీరాముల శంకరయ్య,చకిలం కృష్ణమూర్తి,తక్కలపల్లి యుగంధర్ రావు,బండారుపల్లి చెంచారావు,పాలకుర్తి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలు వజినపెల్లి శ్రీనివాస్,ముఖ్య సలహాదారులు వంగేటి గోవర్ధన్,శ్రీరాముల ఈశ్వరయ్య,దోమకుంట్ల నందయ్య, దుబ్బా రమేష్,భూపతి లక్ష్మీనారాయణలు,ప్రచార కమిటీ బాధ్యులు భీరం నాగిరెడ్డి,రాజేంద్రప్రసాద్ రెడ్డి,కందుల శ్రీనివాస్ గౌడ్,భరత్ కుమార్,పూల శ్రీదర్,భీరం రవీందర్ రెడ్డి,జూన్నూరి చంద్రమౌళి,గురుస్వాములు సంజీవరావు,బొట్ల నాగరాజు,యాదగిరి,రాయంసాబ్,అంకూన్ గౌడ్,ఆలయ సిబ్బంది దేశి రాము,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకాంత్ చారి 15వ వర్ధంతి



**నల్లబెల్లి డిసెంబర్ 3 (తరంగాలు):** నల్లబెల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నల్లబెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ అమరుడు,త్యాగశీలి,ఉద్యమ నేత శ్రీకాంత్ చారి 15వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు.శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్రం సిద్ధించాలని అనేకమైనటువంటి ఉద్యమ పోరాటాల్లో పాల్గొని ఉద్యమంలో ముందు వరుసలో ఉండి తన ప్రాణ త్యాగాల తోటైన తెలంగాణ రాష్ట్రం సిద్ధిస్తుందని మదనపడి,బాధపడి తన చావుతోనైనా తెలంగాణ రాష్ట్రం సిద్ధిస్తుందని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు అన్ని వర్గాల ప్రజలు ఉద్యమంలో భాగస్వాములు కావాలని తన శరీరంపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని ప్రాణాలను సైతం త్యాగం చేసిన అమరజీవి శ్రీకాంత్ చారి అని అన్నారు.గత ప్రభుత్వాలు 1200 మంది విద్యార్థులు అయితే నాలుగు వందల తొంబై మూడు మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి మిగిలినటువంటి అమరవీరులకు ఉద్యోగాలు కల్పించలేదు.కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రకారం తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం 25000 పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించడం ఆ ప్రకటనకు లోబడి ఉద్యమకారులు ఉన్నత విద్యలు అభ్యసించి తమ జీవితాలను పక్కనపెట్టి ఉద్యమం కోసం పనిచేశారు వారందరినీ కూడా రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి మౌలిక సూత్రాల ప్రకారం ఉద్యమకారులందరికి ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డివిజన్ అధ్యక్షులు న్యాయవాది బొట్ల పవన్, ఉపాధ్యక్షులు గుబరాజు,మండల కమిటీ అధ్యక్షులు తంగెళ్ల భాస్కర్, మాజీ సర్పంచ్ గుండాల కుమార్ స్వామి,విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు పులి రమేష్ గౌడ్, ఉద్యమకారుల ఫోరం మండల కమిటీ కార్యదర్శి కొయ్యడు కుమార్, స్వామి, కోశాధికారి వదిన రవి, గుండాల చంద్రమౌళి,నాగిరెడ్డి, అరుణ్,సుమన్, ఎండి పాషా, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్యదర్శిగా
# అంగోతు వీరాసింగ్



**చెన్నారావుపేట,డిసెంబర్ 3 (తరంగాలు):** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలానికి చెందిన అంగోతు వీరాసింగ్ వారి తల్లిదండ్రులు ద్వాలమ్మ మంగ్య నాయక్, చిన్నకుమారుడు వీరాసింగ్ /మార్చి,20,1982 ధర్మత0డ (పాపయ్యపేట ) గ్రామంలో జన్మించారు.2001 నుండి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ యూత్ మండల,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి గా 2019 ధర్మతాండ తొలి సర్పంచ్ గా అరుణ వీరాసింగ్ ఎన్నికయ్యారు.తెలంగాణ మలిదశ ఉద్యంలో 2009 నుండి అనేక కార్యక్రల్లో చురుకుగా పాల్గొంటూ అనేకసార్లు, అరెస్టులు,బైండోవర్స్,లాటిలదెబ్బలకు ,తూటాలకు భయపడకుండా తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక పాత్ర పోషించడం జరిగింది. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి,చేస్తున్న పోరాటానికి మద్దతు గా తెలంగాణ ఆత్మగౌరం , సంక్షేమం కోసం,నాపై నమ్మకం తో నన్ను రాష్ట్ర కార్యదర్శి గా నియమించిందుకు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు,అడ్వకేట్ నందగిరి రజినీకాంత్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# దివ్యాంగులకు చేయూతనిస్తాం



**చెన్నారావుపేట,డిసెంబర్ 3 (తరంగాలు):** చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేట ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా వైకల్యం దేనికి అడ్డు కాదని నిరూపించే ఆదర్శనీయులు, ఆత్మస్థైర్యంతో అవిటితనాన్ని ఓడించే దీరులు మన దివ్యాంగులు సమాజంలో వారికి సమాన అవకాశాలు కల్పిస్తూ చేయూతనిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు .అనంతరం పాఠశాల విద్యార్థులకు దివ్యాంగుల గురించి ఉపన్యాసము,వ్యాసరచన పోటీలు నిర్వహించారు..ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పత్తి నరసింహారెడ్డి,హై స్కూల్ హెడ్మాస్టర్ ప్రభాకర్ రావు, శాంతా మేరీ, బాలు పాల్గొన్నారు

## రైతు కుటుంబానికి 25 లక్షల
# ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నర్సంపేట ఆర్సి,డిసెంబర్ 3 (తరంగాలు) :** రైతు తోట సంపత్ ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరం ఆత్మహత్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. నెక్కొండ మండలం దీక్షకుంట్ల గ్రామంలో ఆత్మహత్య చేసుకుని మరణించిన రైతు తోట సంపత్ కుటుంబాన్ని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పోస్టుమార్టం వద్ద పరామర్శించారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ రైతు కుటుంబానికి 25 లక్షల ఎక్సగ్రేషియా చెల్లించాలన్నారు.ఈ సంవత్సరం పంటలు పండక సరైన దిగుబడి రాక పెట్టుబడి కోల్పోయి అప్పుల పాలైనాడన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ కూడా జరగలేదు దీనితో మానసిక వేదనకు గురై ఆత్మహత్య చేసుకోవడం జరిగింది.అత్మహత్య చేసుకున్న రైతుంకుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని,కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రెషియా చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దీక్షకుంట్ల గ్రామ మాజీ సర్పంచ్ సురేందర్,గ్రామ పార్టీ అధ్యక్షులు ఓంకార్,నాయకులు కుటుంబ సభ్యులు ఉన్నారు.

# పాపయ్య పేటలో రైతుల పండుగ



**చెన్నారావుపేట,డిసెంబర్ 3 (తరంగాలు):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన సంబరాలు వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,పాపయ్య పేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు బాలసంచ పేల్చి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అదితిగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి మాట్లాడుతూ వరంగల్ రైతు డిక్లరేషన్ ఇచ్చినటువంటి మాట ప్రకారం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగింది. అదేవిధంగా ఒక కింటకు 500 రూపాయల బోనస్,మద్దతు ధర రావడం రైతులు చాలా సంతోషపడుతూ వ్యవసాయం చేయుటకు మరింత ప్రోత్సాహం చేస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు.ఈ పథకం అమలు చేసినటువంటి స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రులు,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపారు.అదేవిధంగా టిఆర్ఎస్నాయకులు కాంగ్రెస్ ప్రజాపాలనపై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలని, రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ నాయకుల పై రైతులు తిరగబడే రోజులు వస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు, సొసైటీ డైరెక్టర్,ఎస్సీ సెల్ నాయకులు,యూత్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# లింగాపురం విద్యార్థికి అభినందనల వెల్లువ



**చెన్నారావుపేట,డిసెంబర్ 3 (తరంగాలు):** ఇటీవల ముంబై లోని నెహ్రూ సైన్ సెంటర్లో జరిగిన జాతీయ సైన్స్ సెమినార్ 2024 లో తెలంగాణ తరఫున “కృత్రిమ మేధస్సు - సంభావ్యతలు మరియు ఆందోళనలు” అనే అంశం పైన తన సెమినార్ ప్రజెంటేషన్ చేసి వేదిక మీద పలువురి శాస్త్రవేత్తల మన్ననలు పొందిన లింగాపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి బూర వినయ్ కుమార్ ముంబై నుండి వరంగల్ కు తిరిగి వచ్చిన వేళ, తన ప్రతిభా పాటవాలకు జేజేలు పలుకుతూ లింగాపురం పాఠశాలలో అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. వినయ్ కుమార్ మరియు గైడ్ టీచర్ పరమేశ్వర్ మూడు రోజులపాటు ముంబైలో జరిగిన సైన్స్ సెమినార్లో పాల్గొన్నారు. విద్యార్థి తండ్రి అయినటువంటి లింగాపురం గ్రామవాసి బూర లక్ష్మణ్ ని కూడా ముంబై లోని సెమినార్ కు నిర్వాహకులు ఆహ్వానించడం జరిగింది. విద్యార్థి,గైడ్ టీచర్ కు ప్రశంసా పత్రం, జ్ఞాపిక లతో పాటుగా, గౌరవ సూచక సెమినార్ కిట్ ను నిర్వాహకులు అందజేశారు. భారతదేశంలోని 28 రాష్ట్రాలు, 9 కేంద్రపాలిత ప్రాంతాల విజేతలు అయినటువంటి బాల మేధావులు అంతా ఒక్కచోట చేరి ఒక ‘మిని ఇండియా’ ను ఆవిష్కరింప చేయడం జరిగింది. లింగాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సమావేశంలో వినయ్ ను పాఠశాల ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, గ్రామ ప్రముఖులు, తోటి విద్యార్థులు అభినందించారు. ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతానికి చెందిన మన పాఠశాల విద్యార్థి జిల్లా స్థాయిలో, తదుపరి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం పొంది, తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తూ చక్కని సెమినార్ సమర్పణ చేసి లింగాపురం గ్రామానికి, పాఠశాలకు పేరు తెచ్చాడని కొనియాడారు. గైడ్ టీచర్ పరమేశ్వర్ ఆధ్వర్యంలో గత రెండు నెలలుగా వినయ్ కుమార్ సన్నద్ధత ప్రత్యక్షంగా చూసిన లింగాపురం పాఠశాల విద్యార్థులందరూ ప్రేరణ పొందడం స్పష్టంగా గమనిస్తున్నామని తెలిపారు. అభినందన సమావేశంలో ఇటీవల జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులచే ఏకంగా 15 సైన్స్ ఎగ్జిబిట్స్ ను ప్రదర్శింపజేయడం పాఠశాలలోని ఉపాధ్యాయుల సమర్థవంతమైన ఉమ్మడి కృషికి నిదర్శనమని జయశ్రీ అన్నారు. జిల్లా సైన్స్ ఫెయిర్ లో లింగాపురం పాఠశాల 8వ తరగతి విద్యార్థి తాళ్లపల్లి రంజిత్ తయారుచేసిన “రైతులు మరియు కూలీల కోసం ముల్లులు దిగని చెప్పులు” ఎగ్జిబిట్ మొదటి స్థానం పొంది త్వరలో కామారెడ్డిలో జరగనున్న రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కి ఎంపిక అవడం హర్షనీయమన్నారు.అంతేకాకుండా 8వ తరగతి విద్యార్థి బొంత రిషి తయారు చేసిన ఆవిష్కరణ ‘సీలింగ్ ఫ్యాన్ క్లీనర్’ కి ఆరోగ్యం పరిశుభ్రత సబ్ థీమ్ లో రెండవ బహుమతి, బూర క్రాంతి కుమార్ తయారుచేసిన ‘పండ్లు కోయు పరికరం’ కు సహజ సాగు సబ్ థీమ్ లో మూడవ బహుమతి, ‘సుస్థిర భవిష్యత్తు మరియు ఆరోగ్యం కోసం సిరి ధాన్యాలు’ అను అంశంపై జిల్లా సైన్స్ ఫెయిర్ లో సెమినార్ ప్రదర్శించిన 9వ తరగతి విద్యార్థిని కొమ్మెర అక్షిత ప్రోత్సాహక బహుమతి లభించడం ద్వారా ఒకే వేదిక మీద పలు బహుమతులు పొందిన




పాఠశాలగా లింగాపురం ఉన్నత పాఠశాల పేరును విద్యార్థులు నిలిపారని పలువురు కొనియాడారు. జాతీయస్థాయిలో జిల్లా పేరు మార్మోగించిన బూర వినయ్ కుమార్ కు మరియు జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో వివిధ బహుమతులు పొందిన లింగాపురం విద్యార్థులు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందానికి జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ అభినందనలు తెలియజేశారు.ఈ అభినందన సమావేశంలో రమణయ్య, సురేష్, ఇంద్ర కర్ణాకర్ రెడ్డి, వీరస్వామి, పద్మ, పరమేశ్వర్ పాల్గొన్నారు.

# కొత్తపల్లి గ్రామానికి వైకుంఠ రథం వితరణ

**గ్రామపంచాయతీకి అందజేసిన మాజీసర్పంచ్ కౌడగాని కవిత రాంబాబు**
**పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా**






**వర్ధన్నపేట,03డిసెంబర్.(తరంగాలు) :** కొత్తపల్లి గ్రామానికి గ్రామ మాజీ సర్పంచ్ కౌడగాని కవిత రాంబాబు,పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా వైకుంఠ రథం వితరణ చేశారు.మంగళవారం వర్ధన్నపేట మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కౌడగాని కవిత రాంబాబు, పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా లు ఉపాశి రాంబాయమ్మ, కౌడగాని సోమయ్యల జ్ఞాపకార్థం వైకుంఠ రథాన్ని తయారు చేపించి గ్రామపంచాయతీకి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా మరణించిన సమయంలో అంత్యక్రియలు నిర్వహించడానికి ఇబ్బందులు పడుతున్నారని ఉపాశి రాంబాయమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైకుంఠ రథం గ్రామపంచాయతీకి అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్థులు వీరి సేవలను కొనియాడుతూ గ్రామ ప్రజల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధిని తెలుపుతూ అభినందించారు.

## ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు

# ఏడాది కాలంలో ఒరిగిందేమి లేదు

### మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి




**నర్సంపేట ఆర్సి,03డిసెంబర్,తరంగాలు:** కాంగ్రెస్ పార్టీ మాయమాటలు నమ్మి ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు ఏడాది పాలనలో ఎలాంటి లబ్ది చేకూరలేదని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.మంగళవారం నర్సంపేట డివిజన్ ఖానాపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేఖరుల సమావేశంలో నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసిఆర్ దశాబ్ది కాలం పాలించిన నాటికి ముందు రైతుల దుస్తితి ఎలా ఉందో ఇప్పుడు అలానే ఉందన్నారు. అప్పటి ఆందోళనలు,ఆత్మహత్యలు,మద్దతు ధర కోసం,ఎరువులు,విత్తనాల కోసం క్యూలో నిలబడడం చెప్పులు లైన్లో పెట్టడం కరెంట్ కొరత అర్థరాత్రి కరెంట్ షాక్ లతో బావుల వద్ద చనిపోవడం,ఆనాటి స్థితిని,పరిస్థితులను నేడు కాంగ్రెస్ పార్టీ మళ్ళీ ప్రజల ముందు పెట్టిందని ఆరోపించారు.దీనికి ప్రతి రైతు సాక్ష్యం అని కేసిఆర్ పథకాలు ఎలాగో వస్తున్నాయి కదా మార్పులో భాగంగా ఈ పథకాలు పోగా పెంచి చెబుతున్న కొత్త పథకాలు వస్తాయని ప్రజలు ఆశతో ఓట్లు వేశారని అని అన్నారు.నేడు గ్రామీణ ప్రాంతంలోని పేదలు, రైతులు,కౌలు రైతుల,రైతు కూలీలు,మహిళలు కాంగ్రెస్ పార్టీ మాటలకు మరొకసారి మోస పోయారని అన్నారు.కెసిఆర్ ఇచ్చే సంక్షేమ పథకాలకు దిక్కు లేదు,ఈ పాలనలో.ప్రతి దానికి 100 రోజుల సమయాన్ని పెట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గెలిచిన శాసన సభ్యులు,ఎక్కడ కూడ గ్రామీణ ప్రాంతంలో,పల్లెల్లో,తండాల్లో ముఖం చూపించడం లేదని విమర్శించారు.సంవత్సరం పూర్తి దశకు వచ్చింది ఏ గ్రామానికి,పల్లెకు, మండలానికి,ఏం వచ్చింది అనేది నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్న అన్నారు. గతంలో ఉన్న నిధులను,ఉన్న పథకాలు రద్దు చేసిన నీచ చరిత్ర కాంగ్రెస్ పార్టీదని అన్నారు.నేడు బ్రహ్మాండంగా కేసిఆర్ దయతో తెచ్చిన గోదావరి ప్రాజెక్టు కింద,పాఖాల కింద పంట దిగుబడి పడిపోయిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చి సంవత్సరం అవుతుందని,ముఖ్యంగా రైతుల పరంగా రైతుల యొక్క ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయం పైన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు.రేవంత్ రెడ్డి రైతులతో ఒక రకమైన రాజకీయ క్రీడను ప్రారంభించాడని,గతంలో ఎంతో మంది ముఖ్యమంత్రులు వచ్చారు,ఎన్నో పార్టీలు వచ్చాయి,పోయాయి కానీ ఇంత దిగజారిన అబద్ధపు,నిలకడ లేని మాటలు మాట్లాడి, వ్యవసాయాన్ని అదోగతి పాలు చేసినటు మొట్ట మొదటి చరిత్ర రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు.వరి అయితే పూర్తిగా 40 శాతం దిగుబడి పడిపోయిందని,పత్తి రైతు బ్రతుకు అయితే పరాయి బ్రతుకు అయిందన్నారు.ఊర్లలో 2 లేదా 3 క్వింటాలు దాటి పత్తి దిగుబడి వచ్చిన రైతులు ఒక్కరు కూడా లేరని,దీనికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి బాధ్యత లేదా అదే కేసిఆర్ మళ్ళీ ప్రభుత్వంలో ఉండి ఉంటే కేసిఆర్ ప్రభుత్వం అయి ఉంటే ఇవాళ ఈ రైతులను ఆదుకునే అవకాశం ఉండేదా లేదా అనేది రైతాంగం ఆలోచించాలని కోరుతున్నానని అన్నారు.కేసిఆర్ పాలన అంటే రాజకీయాలకు తావులేదని,పథకం ఏది అయిన జెండా మోసిన కార్యకర్తలకు పరిమితం కాకుండా ప్రజలందరికి పథకాలను తీసుకువచ్చారని గుర్తు చేశారు.ఈ దేశానికీ స్వాతంత్రం వచ్చినా తరువాత కేంద్ర ప్రభుత్వాలు కానీ అనేక రాష్ట్ర ప్రభుత్వాలు కానీ ఏ ప్రభుత్వం ఆలోచించని ఆలోచన నిష్పాక్ష పాలన కేసిఆర్ కొనసాగించారని తెలిపారు.ఇవాళ విద్య,వైద్యం,రైతాంగా పరిస్థితులు,నిరుద్యోగ సమస్య,గ్రామీణ ప్రాంత రవాణా రంగానికి సంబంధించిన రోడ్ల నిర్మాణం ఇతర అభివద్ధి పథకాలు అన్ని కూడా ఆగిపోయాయని అన్నారు. మేం తెచ్చిన పథకాలు కొనసాగిస్తే చాలు ఇవాళ పేరు ఖ్యాతి మాకు ఎక్కడ ఉంటదో అనే దుర్బుద్దితో చిల్లర బుద్ధితో,గెలిచిన ప్రజా ప్రతినిధులు చిల్లరగా ఆలోచించి నర్సంపేట నియోజక వర్గంలో గతంలో అమలు అవుతున్న పథకాలు అన్ని కూడా గొడ్డలి కాటు పెట్టినట్టు ఆపేశారని ఆరోపించారు.ఈ అన్నిటి మీద వివరాలు నియోజక వర్గంలోని ఇంటింటికి పంపిస్తామని,త్వరలో నియోజక వర్గంలో గతంలో అభివృద్ధి పండగ ఎలా ఉండేది ఇవాళ సంవత్సర కాలంలో ఏం జరిగింది,ఏ రంగంలో ఏం జరిగింది , ప్రజలకు అర్థమయ్యే విధంగా కరపత్రం ఇంటింటికీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంవత్సర కాలంలో వచ్చిన ఎగవేతలు ఎన్ని రకాలుగా వచ్చిన పథకాలు వెనక్కి పంపడం కొత్త రకమైన అభివృద్ధి ఆ వివరాలు ,అది ఎవరి కోసం జరిగింది అనేది ఆ వివరాలు అన్ని కూడా మా గ్రామ పార్టీ శాఖల ద్వారా ఇంటింటికీ తీసుకెళ్తామన్నారు.కొత్త ప్రభుత్వం సంవత్సర కాలం సమయం ఇవ్వాలని కేసిఆర్ యొక్క ఆదేశాలతో ఇన్ని రోజులు ఆగడం జరిగిందని,డిసెంబర్ 7 వ తేది అనంతరం ప్రజలను చైతన్య పరిచే అనేక కార్యక్రమాలు బిఆర్ఎస్ మండల,గ్రామ కమిటీల అధ్వర్యంలో ప్రతి ఊరు,ప్రతి తండా ప్రతి ఇంటికి తీసుకెళ్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ చైర్మన్,మాజీ ఎంపీపీ,మాజీ జెడ్పిటిసి,మాజీ వైస్ ఎంపీపీ,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు,మండల పార్టీ నాయకులు,క్లస్టర్ బాధ్యులు పాల్గొన్నారు.


## బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులుగా

# బండి విజయ,కారుపోతుల శ్రీదేవి



**చెన్నారావుపేట,డిసెంబర్ 3 (తరంగాలు):** చెన్నారావుపేట మండల బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలిగా బండి విజయ, మహిళా ప్రధాన కార్యదర్శిగా కారుపోతుల శ్రీదేవి తో పాటు చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలిగా ముంజ లక్ష్మీ లను నియమించారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్,నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ నియామక పత్రాలను అందజేశారు. అనంతరం బండి విజయ మాట్లాడుతూ బీసీ కులాల అభ్యున్నతి కోసం అదేవిధంగా బీసీ మహిళల కోసం నిరంతరం కృషి చేస్తున్న జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ ఇంచార్జ్ ద్యాగల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలిసి పని చేయడానికి మేము ముందుకు రావడం జరిగిందని తెలిపారు.మా నియామకానికి సహకరించిన బీసీనాయకులందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు

# రికార్డుల నిర్వహణలో అలసత్వం తగదు



**వర్ధన్నపేట ప్రతినిధి, 03డిసెంబర్ (తరంగాలు):** గ్రామైక్య సంఘాల సహాయకులు వివో రికార్డుల నిర్వహణలో అలసత్వం చేయడం తగదని వర్ధన్నపేట ఏపిఎం వేణు,సెర్ప్ సిబిఓ ఆడిటర్ వెంకట్ లు అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మెస్ కార్యాలయంలో సెర్ప్ సీఈఓ ఆదేశానుసారం వరంగల్ జిల్లా డిఆర్డిఓ కౌసల్యాదేవి సూచన మేరకు 2024-25 ఆర్థిక సం.రానికి సంబంధించిన అంతర్గత ఆడిట్ ను జిల్లావ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది.అందులో భాగంగా వివోలను ఏప్రిల్ 2024 నుండి సెప్టెంబర్2024 వరకు జరిగిన లావాదేవీల రసీదు, ఓచర్ సపోర్ట్ బిల్లులతోపాటు పలు రికార్డులను పరిశీలించడం జరిగింది.ఆడిట్లో గుర్తించిన లోపాలను నివేదిక రూపంలో జిల్లా మరియు రాష్ట్రస్థాయి అధికారులకు అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు.రికార్డుల నిర్వహణలో కొట్టివేతలు దిద్దుబాట్లు తోపాటు ఎలాంటి పొరపాట్లు పునరావృత్తం అయినట్లయితే శాఖ పరమైన చర్యలు గైకొనడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ ఆడిట్ పరిశీలనలో ఎమ్మెస్ అధ్యక్షురాలు అరుణ,సీబీఓ ఆడిటర్ వెంకట్ సీసీలు గోలి కొమరయ్య,టి. రమేష్,వివో ప్రతినిధులు హైమ,సునీత, నజీమా,వివో ఏలు పద్మ, సుభద్ర,లలిత, స్రవంతి,విజయ, రాణి, కంప్యూటర్,ఆపరేటర్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు బాసటగా

# ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్

### ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సేవలు అమోఘం


### వికలాంగులకు బ్యాటరీ సైకిల్లు పంపిణీ



**రాయపర్తి,03డిసెంబర్,(తరంగాలు):** నిరుపేద కుటుంబాలకు బాసటగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ నిలుస్తుందని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం రాష్ట్ర మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నలుగురు వికలాంగులకు మానవతా దృక్పథ కోణంలో ఆలోచించి వాళ్లకి ఏదైనా చేయాలనే ఉద్దేశంతో నిరుపేద కుటుంబాలకు చెందిన వికలాంగులకు బ్యాటరీ సైకిల్లను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు.ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు నిరుపేద కుటుంబాలకు బాసటగా,వికలాంగులకు మనోధైర్యం నింపుతూ వికలాంగులకు చేదోడు వాదోడుగా నిలబడాలని ఉద్దేశంతో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాటరీ సైకిల్ పంపిణీ చేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేంద్ర రాథోడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు, తెలంగాణ ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేంద్ర రాథోడ్ నాయక్,సాయికిరణ్,అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలలో క్లాసులు ప్రారంభించిన

### ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్



**నర్సంపేట ఆర్సి డిసెంబర్ 3 (తరంగాలు):** నర్సంపేట మెడికల్ కళాశాలలో క్లాసులను ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్ మంగళవారం ప్రారంభించారు.నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో భర్తీ అయిన 50 మంది విద్యార్థులకు మంగళవారం రోజు నుండి ప్రత్యక్షంగా క్లాస్ లు ప్రారంభించబడ్డాయి.బాలుర హాస్టళ్లో 14 మంది, బాలికల హాస్టళ్లో 26 మంది మంగళవారం రోజు వరకి జాయిన్ అయ్యారు.మిగిలిన విద్యార్థులు కూడా త్వరలో జాయిన్ అవుతారు. వారికి అన్నీ వసతులు కల్పించామని అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

## నిరుపేదల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్న

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

### పాలకుర్తి ఎంమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

### ప్రజాప్రభుత్వంలో ప్రజారోగ్యానికే అధిక ప్రాధాన్యత



**పాలకుర్తి, 03డిసెంబర్,తరంగాలు:** ,:నిరుపేదల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని పాలకుర్తి ఎంమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు.మంగళవారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎంమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అనారోగ్యం బారిన పడి బాధపడుతూ మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద కుటుంబాలకు చేయూతనిస్తూ పాలకుర్తి నియోజకవర్గంలోని కొడకండ్ల,పాలకుర్తి, దేవరుప్పుల మండలాలకు చెందిన వివిధ గ్రామాలోని 39 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన సుమారు 20,34,000 రూపాయలు విలువగల చెక్కులను స్థానిక ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రజారోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని అన్నారు.పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని,పెద్ద మొత్తంలో సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. నిరుపేదల అభివృద్ధియే లక్ష్యంగా అనేక సంక్షేమాలకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నామని తెలిపారు.రాబోయే రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు చేపట్టబోతున్నమని తెలిపారు. సంక్షేమ పథకాలు,అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని,అప్లికేషన్ గడువును ఆరు నెలల నుండి సంవత్సరానికి పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని తెలిపారు.నియోజకవర్గంలో ప్రజలు ప్రమాదాల బారిన ఎవరైనా,తమ దృష్టికి తీసుకురావాలని,ప్రజలందరికీ సీఎంఆర్ఆఫ్ అప్లికేషన్లపై అవగాహన కల్పించాలని కార్యకర్తలకు నాయకులకు ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యం, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి,నల్ల శ్రీరామ్,దారావత్ సురేష్,పార్టీ ముఖ్య నాయకులు, గ్రామపార్టీ అధ్యక్షులు,యూత్ నాయకులు, లబ్ధిదారులు,తదితరులు, పాల్గొన్నారు.